## అంశం : జనరల్ తెలుగు సెమిస్టర్ -1

## కోర్సు -1 : ప్రాచీన తెలుగు కవిత్వంయూనిట్ల సంఖ్య : 5

* అభ్యసన ఫలితాలు : పీరియడ్ల సంఖ్య 60 ఈ కోర్సు విజయవంతంగా ముగించక , విద్యార్థులు క్రింది అభ్యసన ఫలితాలను పొందగలరు .

CO1. ప్రాచీన తెలుగుసాహిత్యం యొక్క ప్రాచీనతను , విశిష్టతను గుర్తిస్తారు . తెలుగు సాహిత్యంలో ఆదికవి నన్నయ కాలంనాటి భాషాసంస్కృతులను , ఇతిహాసకాలం నాటి రాజనీతి విషయాలపట్ల పరిజ్ఞానాన్ని సంపాదించగలరు .

CO 2. శివకవుల కాలంనాటి మతపరిస్థితులను , భాషావిశేషాలను గ్రహిస్తారు . తెలుగు నుడికారం , సామెతలు , లోకోక్తులు మొదలైన భాషాంశాల పట్ల పరిజ్ఞానాన్ని పొందగలరు .

CO 3. తిక్కన భారతంలాంటి మత , ధార్మిక పరిస్థితులను , తిక్కన కవితాశిల్పాన్ని , నాటకీయతను అవగాహన చేసుకోగలరు .

CO 4. ఎఱ్ఱన సూక్తివైచిత్రిని , ఇతిహాస కవిత్వంలోని విభిన్న రీతులపట్ల అభిరుచిని పొందగలరు . శ్రీనాథుని కాలం నాటి కవితావిశేషాలను , మొల్ల కవితా విశిష్టతను గుర్తించగలరు .

CO 5. తెలుగు పద్యం స్వరూప స్వభావాలను , సాహిత్యాభిరుచిని పెంపొందించుకుంటారు . ప్రాచీన కావ్యభాషలోని వ్యాకరణాంశాలను అధ్యయనం చేయడం ద్వారా భాషాసామర్థ్యాన్ని , రచనలో మెళకువలను గ్రహించగలరు .

**అంశం: జనరల్ తెలుగు**

**సెమిస్టర్ కోర్సు -2 : ఆధునిక తెలుగు సాహిత్యం**

**పీరియడ్ల సంఖ్య : 60**

**యూనిట్ల సంఖ్య : 5**

* అభ్యసన ఫలితాలు : ఈ కోర్సు విజయవంతంగా ముగించాక , విద్యార్థులు క్రింది అభ్యసన ఫలితాలను పొందగలరు .

CO 1. ఆంగ్లభాష ప్రభావం కారణంగా తెలుగులో వచ్చిన ఆధునిక సాహిత్యాన్ని , దాని విశిష్టతను గుర్తిస్తారు .

CO 2. సమకాలీన ఆధునిక సాహిత్య ప్రక్రియలైన " వచన కవిత్వం , కథ , నవల , నాటకం , విమర్శ " లపై అవగాహన పొందుతారు .

CO 3. భావకవిత , అభ్యుదయ కవితాలక్ష్యాలను గూర్చిన జ్ఞానాన్ని పొందుతారు . అస్తిత్వవాద ఉద్యమాలపుట్టుకను , ఆవశ్యకతను గుర్తిస్తారు .

CO 4. కథాసాహిత్యం ద్వారా సామాజిక చైతన్యాన్ని పొందుతారు . సిద్ధాంతాల ద్వారా కాకుండా , వాస్తవ పరిస్థితులను తెలుసుకోవడం ద్వారా సిద్ధాంతాన్ని సమీక్షించగలరు .

CO 5. ఆధునిక తెలుగు కల్పనాసాహిత్యం ద్వారా సామాజిక , సాంస్కృతిక , రాజకీయ చైతన్యాన్ని పొందుతారు .

**అంశం : జనరల్ తెలుగు**

**సెమిస్టర్ -3 కోర్సు -3 : సృజనాత్మక రచనయూనిట్ల సంఖ్య : 5**

**పీరియడ్ల సంఖ్య : 60**

**<u>అభ్యసన ఫలితాలు</u> :**

ఈ కోర్సు విజయవంతంగా ముగించాక , విద్యార్థులు క్రింది అభ్యసన ఫలితాలను పొందగలరు .

CO 1. తెలుగు సాహిత్య అభ్యసన ద్వారా నేర్చుకున్న నైపుణ్యాలను , సృజనాత్మక నైపుణ్యాలుగా మార్చుకోగలరు .

CO 2. విద్యార్థులు భాషాతత్వాన్ని , భాష యొక్క ఆవశ్యకతను , భాష యొక్క ప్రాధాన్యాన్ని గుర్తిస్తారు . మనిషి వ్యక్తిగత జీవనానికి , సామాజికవ్యవస్థ పటిష్టతకు భాష ప్రధానమని తెలుసుకుంటారు . తెలుగుభాషలోని కీలకాంశాలైన ' వర్ణం- పదం - వాక్యా'ల ప్రాధాన్యాన్ని గుర్తిస్తూ , వాగ్రూప లిఖితరూప వ్యక్తీకరణ ద్వారా భాషానైపుణ్యాలను మెరుగుపరచుకోగలరు .

CO 3. భాషానైపుణ్యాలను అలవరచుకోవడంతోపాటు వినియోగించడం నేర్చుకుంటారు . రచనా , భాషణానైపుణ్యాలను సృజనాత్మక రూపంలో వ్యక్తీకరించగలరు .

CO 4. ప్రాచీన పద్యరచనతో పాటు ఆధునిక కవిత , కథ , వ్యాసం , మొదలైన సాహిత్యప్రక్రియల నిర్మాణాలకు సంబంధించిన సిద్ధాంతవిషయాలను నేర్పడంతో పాటు వారిలో రచనా నైపుణ్యాలను పెంపొందించుకోగలరు .

CO 5. సృజన రంగం, ప్రసారమాధ్యమ రంగాల్లో ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోగలరు.అనువాద రంగంలో నైపుణ్యం సంపాదించగలరు.